# అరైవ్ - అలైవ్ ముఖ్య లక్ష్యమే సురక్షిత ప్రయాణం

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వ శాఖలతో సమన్వయం : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**




**శెనార్తి మీడియా, గోదావరిఖని :** రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ప్రజల వాహనదారుల ప్రాణాల రక్షణే ముఖ్య ఉద్దేశ్యం తో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మార్గదర్శకత్వంలో, డీసీపీ బి. రామ్ రెడ్డి, రామగుండం ట్రాఫిక్, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, విద్య, రోడ్డు రవాణా, ఆరోగ్య, ఆర్ అండ్ బి శాఖ, తదితర శాఖల అధికారులు, ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్, అడిషనల్ కలెక్టర్, పెద్దపల్లి డీసీపీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... అరైవ్ – అలైవ్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులతో సమన్వయం చేస్తున్నామని సీపీ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏడాది 30 శాతం ప్రమాదాల నివారణ కోసం చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అందులో భాగంగా మున్సిపల్, విద్య, ఆరోగ్య, రోడ్డు రవాణా, ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగులు ట్రాఫిక్ పై అవగాహన కల్పించేలా చొరవ చూపాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సమన్వయము తో అవగాహన కల్పించడం జరుగుతుంది అని ఇందుకోసం ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్‌ను తప్పక పాటిస్తూ వాహనాలు నడపడం, సేఫ్ అండ్ డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులు అనుసరించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్ ఇతర ఫోర్ వీల్ నడిపే వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అలాగే ప్రతి వాహనదారుడి వద్ద డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి వాహన ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉండాలని, ఇవి చట్టపరంగానే కాకుండా ప్రమాద సమయంలో ఆర్థిక భద్రతను కూడా కల్పిస్తాయని సీపీ వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, వారి బాధ్యతాయుత ప్రవర్తనతో సమాజంలో మార్పు తీసుకురావచ్చని సీపీ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు సిపి హెల్మెట్ లను పంపిణీ చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎం ఇ ఓ మల్లేష్, సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. కృపా భాయ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ సాగర్, రోడ్లు & భవనాల శాఖ డి ఈ జాఫర్, ఆర్ టి సీ ఏ డి ఎం రామగుండం, ఎస్ ఐ రమేష్, అనూష, ట్రాఫిక్ ఎస్ ఐ లు హరిశేఖర్, రామరాజు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాగినేడు హనుమాన్ ఆలయ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**అధ్యక్షుడిగా నాగపురి నరేష్ గౌడ్**

**పెద్దపల్లి, జనవరి 16:** పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలోని పురాతన హనుమాన్ దేవాలయ అభివృద్ధికి నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ సర్పంచ్ సోమకుమార్ మరియు ఉపసర్పంచ్ గుమ్మడి సోనీ విజయ్ గారి సమక్షంలో హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో "శ్రీ ఆంజనేయ స్వామి సేవా సమితి" నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

**నూతన కార్యవర్గ వివరాలు:**
**అధ్యక్షులు:** నాగపురి నరేష్ గౌడ్
**ఉపాధ్యక్షులు:** ఇల్లందుల అంజిబాబు గౌడ్
**కార్యదర్శి:** యాదగిరి సంతోష్
**కోశాధికారి:** మల్క అనిల్

ఈ సందర్భంగా సర్పంచ్ సోమకుమార్ మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర కలిగిన హనుమాన్ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. గ్రామస్తులందరినీ భాగస్వామ్యం చేస్తూ ఆలయ పూజారి గృహ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.



## పల్లె దవాఖాన తో పల్లె ప్రజల కు ఎంతో మేలు

**సూరయ్యపల్లిలో పల్లె దవాఖాన ప్రారంభోత్సవంలో సర్పంచ్ ఆర్ల నాగరాజు**

**మంథని, జనవరి 16:** పల్లె దవాఖాన తో పల్లె ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని సూరయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని సూరయ్యపల్లి గ్రామం లో పల్లె దవాఖాన ను గ్రామ ఉప సర్పంచ్ అరెల్లి సుచిత–వరుణ్ తో కలిసి సర్పంచ్ ఆర్ల నాగరాజు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పల్లె దవాఖాన ఏర్పాటు కు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు కు సర్పంచ్, ఉపసర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వార్డు సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శి జైపాల్, ఎంఎల్ హెచ్ పీ శ్రావణి, ఏఎన్ఎం శ్వేత, ఆశ వర్కర్లు, మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్, పెద్దపల్లి సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రేపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జంజర్ల మల్లేష్, కాంగ్రెస్ నాయకులు ఆర్ల లింగయ్య, ఆర్ల జ్ఞాని, జంజర్ల గట్టయ్య, జంజర్ల రాజు, తాటి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రు, విజయ, ఎరుకల సురేష్, రావుల నాగేష్, సుదర్శన్, శివ కిషోర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిజెపి విజయంపై సంబరాలు

**శెనార్తి మీడియా, కరీంనగర్ :** మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికలలో మొత్తం 227 మున్సిపాలిటీలకు గాను 150 పైగా మున్సిపాలిటీలను బిజెపి , మిత్రపక్షాలు కైవసం చేసుకొని విజయ దుందుభి మోగించిన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ చౌక్ లో సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి , మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు , మాజీ ఎంపీపీ వాసాల రమేష్ లు మాట్లాడుతూ దేశంలో ఏ ఎన్నిక జరిగిన ప్రజలు బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని, నేడు మహారాష్ట్ర లో వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు దీనికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంపై దేశ ప్రజలు విశ్వాసంతో ఉన్నారని, బిజెపితోనే అభివృద్ధి సాధ్యమనే భావన ప్రజల్లో ఉందన్నారు. ముఖ్యంగా అన్నమలైను రసమలై అంటూ మహారాష్ట్ర నవనిర్మాణ సేన చీఫ్ రాజ్ థాకరే ఎద్దేవా చేయడం, హఠావో లుంగీ , బజావో పుంగి అని నినాదం చేసినందుకు మహారాష్ట్ర ఓటర్లు థాకరే వ్యాఖ్యలను తిప్పికొడుతూ చెంపపెట్టు లాంటి తీర్పునిచ్చారన్నారు. ముంబై కార్పొరేషన్ నుండి థాకరేను కనుమరుగు చేశారని తెలిపారు. త్వరలో జరగబోయే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా బిజెపి సత్తా చాటి చెబుతామని, నగరపాలక సంస్థపై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కొలగని శ్రీనివాస్, వంగల పవన్ బండ రమణా రెడ్డి, కటకంలోకేష్, దుబాల శ్రీనివాస్, బల్బీర్ సింగ్, నాంపల్లి శ్రీనివాస్, గాజె రమేష్, నరహరి లక్ష్మారెడ్డి, ఈసంపల్లి మహేష్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, వాసు, శ్రీధర్ , బాలు, సుధాకర్ లతో పాటు జోన్ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగియాలంటే రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి : పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి



**శెనార్తి మీడియా, పెద్దపల్లి,** :ఏదైనా పనిమీద వాహనదారుడు ఇంటి నుంచి బయటికి వెళ్లి సురక్షితంగా ప్రాణంతో గమ్య స్థానానికి చేరుకోవడం లేదా తిరిగి ఇంటికి చేరుకోవాలి అనేది ముఖ్య ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి పురపాలక సంఘంలోని ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లు మరియు ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలి అని సూచించారు. ఇవి చిన్న నియమాలుగా కనిపించినప్పటికీ, ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే కీలక భద్రతా చర్యలని డీసీపీ వివరించారు. అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని కోరారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సిగ్నల్స్ పాటిస్తూ వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. అరైవ్.. అలైవ్ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని డీసీపీ పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ, జి. కృష్ణ, ఆకుల వెంకటేష్ మునిసిపల్ కమిషనర్, పెద్దపల్లి సీఐ, కె. ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ, బి. అనిల్ కుమార్, పెద్దపల్లి టౌన్ ఎస్ ఐ , జె. లక్ష్మణ్ రావు లు పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సరస్వతీ శిశుమందిర్ పాఠశాల అభివృద్ధికి రూ.1,00,116 విరాళం

**శెనార్తి మీడియా, కరీంనగర్ :**

గతంలో ఆచార్యులుగా పనిచేసిన నాయిని చంద్రయ్య తన తల్లిదండ్రులైన నాయిని ఆగయ్య–లక్ష్మి జ్ఞాపకార్థం శ్రీ సరస్వతీ శిశు మందిర్, కరీంనగర్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకు ఒక లక్ష నూట పదహారు రూపాయల విరాళమును పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళికి అందజేశారు. నాయిని చంద్రయ్య శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో చేరడమే అదే వారి జీవితానికి బంగారు బాట అయ్యిందని, సరస్వతీ శిశు మందిర్ పాఠశాల తన జీవితంలో ఒక ఉన్నత దశకు తీసుకువచ్చి అన్ని రంగాలలో పురోగతిలో ఉంచిందని, అందుకు గాను సరస్వతీ శిశుమందిర్ పాఠశాలకు అభిమానంతో చంద్రయ్య విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, తాటి రాజేశ్వర్ రావు, రాపర్తి శ్రీనివాస్ ఇతర కమిటీ సభ్యులు నాయిని చంద్రయ్యకి అభినందనలు తెలిపారు.

## స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు లో జరిమానా

**ఆర్మూర్, జనవరి16 :**



ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి సత్యనారాయణ గౌడ్, ఆధ్వర్యంలో ఆర్మూర్ టౌన్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఆరుగురిని 6 గౌరవ కోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికి 10000రూపాయల చొప్పున మొత్తం 60000రూపాయలు కోర్టులో జరిమానా హానరబుల్ జెఎఫ్సిఎం ఆర్మూర్ మేజిస్ట్రేట్ భవ్యశ్రీ, జరిమానా విధించి నట్లు సిఐ సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు

## రామగిరి పోలీస్ స్టేషన్ స్థలంలో సోలార్ ప్లాంట్ అన్యాయం..

**నూతన భవనాలు నిర్మించారా బిజెపి నేత మొలుమూరి శ్రీనివాస్..**



**శెనార్తి మీడియా, రామగిరి :** రాష్ట్ర హోం మంత్రి రామగిరి పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన భూమిలోనే సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం పూర్తిగా అన్యాయమని బీజేపీ మాజీ ఎంపీటీసీల ఫోరం, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. రామగిరి మండలాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణల తీరును ఆయన తప్పుబట్టారు. రామగిరి మండలంలో 16 గ్రామపంచాయతీలు, సుమారు 50 వేల జనాభా ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వ నూతన భవనం కూడా నిర్మించలేదని పేర్కొన్నారు. మండల కార్యాలయాలు శిథిలావస్థలో ఉండటంతో అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ప్రజలకు సరైన సేవలు అందడం లేదన్నారు. మహిళలు, వృద్ధులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండలంలోని గ్రామాలన్నీ సింగరేణి ప్రభావిత గ్రామాలే అయినప్పటికీ, నూతన ప్రభుత్వ భవనాలకు స్థలాలు కేటాయించకుండా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం కార్మిక వాడల క్వార్టర్స్‌లో నివసిస్తున్న కార్మికులకు ఇబ్బందులు కలిగిస్తోందని అన్నారు. సింగరేణి సీఎస్ఆర్ నిధులు, డీఎంఎఫ్టీ నిధులు ఇతర జిల్లాలకు తరలిపోతుండగా, రామగిరి మండలానికి రావాల్సిన నిధులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నిసార్లు వినతిపత్రాలు సమర్పించినా మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణలు పట్టించుకోవడం లేదని, ప్రజా సమస్యలపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. రామగిరి మండలానికి వెంటనే ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణం చేపట్టాలని, సింగరేణి సీఎస్ఆర్ నిధులు, డీఎంఎఫ్టీ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సోలార్ ప్లాంట్‌ను నిలిపివేసి, ఆ స్థలాన్ని నూతన ప్రభుత్వ భవనాలకు కేటాయించేలా మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణలు అధికారులను ఆదేశించాలని కోరారు. లేకపోతే రానున్న రోజుల్లో ప్రజలతో కలిసి బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రామగిరి మండల ప్రజల సహనాన్ని ప్రభుత్వం పరీక్షించవద్దని స్పష్టం చేశారు.